BHARATH SAMACHAR DIGITAL

2, మే 2026, శనివారం

భారత్ సమాచార్

# ప్రసూన శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు



**భారత్ సమాచార్, నిజామాబాద్ జిల్లా:** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా నిజమాబాద్ జిల్లా కేంద్రంలోని మూడవ డివిజన్ గూపన్ పల్లి గ్రామంలో స్థానిక కార్పొరేటర్ ప్రసూన శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కార్మిక జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రామిక, కర్షక, కార్మికుల రెక్కల కష్టం వెలకట్టలేనిదని, వారి త్యాగం అసమానమైనదని పేర్కొన్నారు. తమ శ్రమతో దేశ ప్రగతికి బాటలు వేస్తున్న కార్మిక, కర్షక సోదరులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar